క్లుప్తంగా

పీడీఎస్ బియ్యం స్వాధీనం



ఏటూరునాగారం: మండల కేంద్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ నితీష్, ఆర్ఐ శ్రీనివాస్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. సీఎస్ఐ స్కూల్ ప్రాంతంలో ఆటోను తనిఖీ చేయగా అందులో ఏడు క్వింటాల పీడీఎస్ బియ్యం ఉన్నాయన్నారు. ఈమేరకు బియ్యం, ఆటోను స్వాధీనం చేసుకొని నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆటో యజమాని, డ్రైవర్, బియ్యం ఎవరు విక్రయించారు, బియ్యం ఎవరి వద్దకు వెళ్తున్నాయని విచారణలో వెల్లడవుతుందన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



ఏటూరునాగారం: హైదరాబాద్‌లో ఈనెల 22న నిర్వహించే గౌడ కులస్తుల మహాధర్నాకు మండలంలోని గౌడలు తరలిరావాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి నరేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహాధర్నా పోస్టర్‌ను గౌడ కులస్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజమౌళి, రాజయ్య, వెంకటస్వామి, బొనసాగిన సదానందం, సంతోష్, ప్రసాద్, సదానందం, మహేష్ పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ



కన్నాయిగూడెం: మండలంలోని ముప్పనపల్లి సహాయనిధి గ్రూపు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు గ్రూపు లీడర్ అబ్బు సతీష్ మంగళవారం పండ్లు, బ్రెడ్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అభినవ్, మరగోని గిరి, గ్రూపు సభ్యులు పల్లా శ్రీనువాస్, రమేష్, నర్సింహరావు, సాంబశివరావు, మల్లేష్, సుమణ్, విజయ్, సంజీవ్, బుద్దె ప్రశాంత్, గంగరాజు, నవీణ్, కిరణ్, నామని రాజేష్, మోహన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



వెంకటాపురం(కె): అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సబ్కా నాగరాజు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ నాయకులు సవలం పుల్లారావు, సృజన్ కుమార్, కృష్ణ కుమారి, మీనాకుమారి, అరుణ కుమారి, ప్రేమ కుమారి, సడాలమ్మ, రమణ ఉన్నారు.

అవయవదానం రిజిస్ట్రేషన్



వెంకటాపురం(కె): మండల కేంద్రానికి చెందిన వ్యాపారి చిట్టెం సాయి పుట్టిన రోజు సందర్భంగా 30 మంది యువకులు చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అవయవదానం చేసేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మిత్రుని పుట్టిన రోజు సందర్భంగా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం తమకు ఆనందంగా ఉందని సాయి మిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడప నికిల్, గార్లపాటి క్రాంతి, బేతంచర్ల నాగరాజు, అత్యుత్ , సాయి ప్రకాష్, తదితరులు ఉన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



మల్లక్క(ఫైల్)

మంగపేట: మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన పెరిక సంఘం రాష్ట్ర నాయకుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు పెట్రం సుధకార్ మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు పెట్రం మల్లక్క (102) మంగళవారం తెల్లవారు జామున మృతి చెందింది. విషయం తెలుసుకున్న టీఎస్ బీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చందా భద్రయ్య, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పెరిక సంఘం నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మల్లక్క మృతిపై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకుందాం..



చెల్పాకలో స్వచ్ఛతా హీ కార్యక్రమం చేపడుతున్న కార్యదర్శి సందీప్

ఏటూరునాగారం: పల్లెల్లోని వీధులను, రోడ్లను పరిశుభ్రంగా ఉంచకోవాలని శివాపురం సర్పంచ్ వంక దేవేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని శివాపురంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో పర్యటించి రోడ్లపై చెత్తాచెదారం వేయరాదని, బహిర్గతమైన మల, మూత్ర విసర్జన చేయరాదన్నారు. చెల్పాక గ్రామంలో సర్పంచ్ సుమతి, కార్యదర్శి సందీప్ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి గుంతలను పూడ్చివేయాలన్నారు. కార్యక్రమంలో హసీనా పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని పాత్రాపురం పంచాయతీలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో దోమల నివారణ మందు పిచికారీ చేశారు. ఈ సం దర్భంగా సర్పంచ్ కృష్ణార్జునరావు మాట్లాడుతూ.. దోమల మందు పిచికారీ కార్యక్రమం వైద్య శాఖ నిర్వహిస్తుందని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు దోమల మందు స్ప్రెయింగ్ కార్యక్రమానికి సహకరించి ఇంటిలో దోమల మందును కొట్టించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాఘవులు, భూపతి తదితరులు ఉన్నారు.

చెత్తాచెదారం తొలగింపు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బర్లగూడెం పంచాయతీలో మంగళవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం సర్పంచ్ కోర్సా నర్సింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుతపల్లి గ్రామంలో శానిటేషన్ నిర్వహించారు. వీధుల్లో ఉన్న చెత్తనుతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక తదితరులు ఉన్నారు.



శివాపురంలో అవగాహన కల్పిస్తున్న సర్పంచ్



వెంకటాపురం(కె)లో..



స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో సిబ్బంది

కొలువుదీరిన గణపయ్య



వాజేడు: పూజలు చేస్తున్న భక్తులు



వాజేడు: చీకుపల్లిలో..

వెంకటాపురం(ఎం): మండల పరిధిలోని పలు గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం మండలపల్లో గణపయ్య కొలువుదీరాడు. ఆయా గ్రామాల్లో యువజన సంఘాలు, ఉత్సవ కమిటీలు వినాయకప్రతిమలను ఏర్పాటు చేశారు. నవరాత్రుల పాటు జరిగే ఉత్సవాలను ఆయా కమిటీలు ఘనంగా నిర్వహించనున్నారు.

వాజేడు: మండలంలోని వాడ వాడల వినాయక చవితి పండుగను సోమవారం ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. మండల వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా స్వామి వారి నవ రాత్రులను నిర్వహిస్తున్నారు. అన్ని గ్రామాల్లో గణేషుడి ప్రతిమలను నిలిపి పూజలను చేశారు.

మంగపేట: మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామా గ్రామాల్లో గణపయ్య విగ్రహాలను ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాల్లో ప్రతిష్ఠించారు. విఘ్నేశ్వరునికి పూలు పత్రి సమర్పించి పూజలు నిర్వహించారు. ఆది దేవునికి ఇష్టమైన ఉండ్రాల్లు, కుడుములు, పులిహోర తదితర పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి పాడి పంటలు చల్లగా చూడాలని గణపతిని వేడుకున్నారు.



వెంకటాపురం(ఎం): వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ఆదివాసీల ఉపాధిపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న కొమరం ప్రభాకర్

మంగపేట: ఏజెన్సీ ప్రాంతంలోలోని ఆదివాసీ గిరిజనులు, నిరుద్యోగ యువతి యువకుల ఉపాధి కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఏటూరునాగారం ఐటీడీఏ పీసా కోఆర్డీనేటర్ ప్రభాకర్ అన్నారు. మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడెంలో పీసా గ్రామ సభ మొబలైజర్ తాటి విజయ బాబు ఆధ్వర్యంలో పీసా గ్రామసభను మంగళవారం నిర్వహించారు. గ్రామ సభకు హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికోసం ప్రభుత్వం నీటి విప్లవం కార్యక్రమాన్ని చేపట్టి ఆయా గ్రామాలు, గూడల్లోని చెరువులలో చెపల పెంపకం కోసం ఉచితంగా చెప పిల్లల పంపిణీ చేయటం జరిగిందన్నారు. గిరిజన గ్రామల్లో యువతి యువకులకు ప్రభుత్వం కల్పించే అవకాశాలను సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , పంచాయతీ కార్యదర్శి స్వామి తదితరులు ఉన్నారు.

మహిళలు ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలి



ఏటూరునాగారం: మహిళాలతో వైద్య సిబ్బంది



వెంకటాపురం(కె)లో..

ఏటూరునాగారం: మహిళలు వారి ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని రొయ్యూర్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి సుమలత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్ సెంటర్‌లో నిర్వహించిన ఆరోగ్య మహిళా క్లినిక్‌లో మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ప్రభుత్వం ఉచితంగా ఆరోగ్య మహిళా క్లినిక్ ఏర్పాటు చేసిందని, ఇందులో మహిళలకు ఉన్న రోగాలను నిర్ధారించేందుకు 8 రకాల పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, స్టాఫ్ నర్సు శ్రీలత, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎంలులు గీత, సుగుణావతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర ఆరోగ్య మహిళా కేంద్రంలో మంగళవారం ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా 89 మందికి వైద్య పరీక్షలను చేశారు. 30 మంది వద్ద రక్త నమూనాలను సేకరించి పరీక్షలకు ములుగు ఏరియా వైద్యశాలకు పంపించినట్లు తెలిపారు. అనంతరం మండల పరిధిలోని చొక్కాల, చర్చిపేట, విజయపూరి కాలనీల్లో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



దీక్షను ప్రారంభిస్తున్న పీరయ్య

ములుగు: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిల పీరయ్య అన్నారు. వర్గీకరణ బిల్లును డిమాండ్ చేస్తూ ఎంఎస్పీ, ఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలోని పోస్టాపీస్ సమీపంలో రిలేనిరాహార దీక్ష నిర్వమించగా పీరయ్య, జిల్లా కో ఇన్‌చార్జ్ ఏకు శంకర్‌మాదిగ, మాదిగ సంఘాల సమన్వయకర్త నెమలి నర్సయ్య మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు జన్ను రవి మాదిగ, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టేంత వరకూ రిలేదీక్షలను విరమించలేదని అన్నారు. మాదిగతపై బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల జిల్లా మండల నాయకులు వావిలాల స్వామిమాదిగ, కడపకు శ్యాం మాదిగ, కల్లేపల్లి రమేష్, కలువాల భద్రయ్య, ఎంపెల్లి మహేష్, వావిలాల సాంబశివరావు, సతీష్‌మాదిగ. కొమురయ్య, కుమార్, రమేష్, కిరణ్, వంశీ, అనిల్, చంటి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా మోహన్‌రావు



నూతన జిల్లా అధ్యక్షుడితో నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా కాటాపూర్‌కు చెందిన దిడ్డి మోహన్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని మేడారంలో జిల్లా పెరిక కుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఎన్నికల కన్వీనర్ కీత విజయ్‌కుమార్ పర్యవేక్షణలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా దిడ్డి మోహన్ రావు, ప్రధాన కార్యదర్శిగా పెట్టెం రాజు, ఉపాధ్యక్షులుగా బియ్యాల కుమారస్వామి, ఎగ్గడి కోటయ్య, గౌరవ అధ్యక్షుడిగా పల్నాటి నాగేశ్వర్ రావును ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దిడ్డి మోహన్‌రావు మాట్లాడుతూ పెరిక కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జిల్లాలో త్వరలోనే పెరిక కుల గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్ మాట్లాడుతూ పెరిక అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జిల్లా ప్రజలకు రాష్ట్ర కమిటీ నాయకత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా నాయకులకు మోహన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం న్యాయ విభాగం నాయకులు సాయిని నరేందర్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాం విజయపాల్, శ్రీనివాస్, అక్క రవి, పెరిక కో ఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు చింత ప్రవీణ్‌కుమార్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవీందర్, భద్రాద్రికొత్తగూడ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆదివాసీ చట్టాలను కాపాడాలి



చెక్కును అందజేస్తున్న ప్రొఫెసర్ గుంటి రవి

ఏటూరునాగారం: ప్రభుత్వాలు ఆదివాసీల చట్టాలను కాపాడాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డాక్టర్ గుంటి రవి అన్నారు. వాయిస్ ఫర్ గర్ల్స్ అనే స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సృజనతో కలిసి సోమవారం ఏటూరునాగారం మండలంలోని రాయిబందం గొత్తికోయల గూడేన్ని సందర్శించారు. ఆ గ్రామానికి చెందిన పద్దం బొజ్జయ్య భార్య ఎర్రమ్మ 23 ఫిబ్రవరి 2021 అటవీశాఖ అధికారులు వారు సాగుచేసుకునే పోడు భూమిని స్వాధీనం చేసుకున్నారని కలత చెంది ఆత్మబలిదానానికి పాల్పడింది. దాంతో ఆమె భర్త పద్దం బొజ్జయ్య, వారి ఐదుగురు పిల్లలు ఇడిమి సోముడయ్య, లక్ష్మి, రమేష్, కోసి తీవ్ర మనోవేదనకు గురై మానసికంగా కృంగిపోయారు. ఈ విషయాన్ని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్, అధికార ప్రతినిధి రేగ నరేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు వట్టం జనార్ధన్, మాజీ సర్పంచ్ సిద్దబోయిన రాంబాబు ద్వారా తెలుసుకున్న ప్రొఫెసర్ ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనందున వచ్చిన రూ.10వేలను, అతడి స్నేహితుల ద్వారా మరో రూ. 40వేలు కలిసి మొత్తం రరూ. 50 వేల చెక్కును ఆ కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీలను, ఆదివాసీ చట్టాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మత్స్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల చర్చలు సఫలం



మత్స్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులతో మాట్లాడుతున్న వినోద్ కుమార్

ఏటూరునాగారం: 48 రోజులుగా మత్స్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మె చేస్తుండగా మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో జరిపిన చర్చలు సఫలం అయినట్లు జిల్లా మత్స్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాముల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్టేట్ ఫిషరీస్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్, టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో మత్స్యశాఖలో పనిచేస్తున్న 193 కాంట్రాక్ట్ ఉద్యోగులందరి క్రమబద్దీకరణ, భవిష్యత్‌పై స్పష్టమైన హామీ ఇస్తూ ప్రకటన చేయడంతో సమ్మెను విరమణ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

జీవన నైపుణ్యాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న జీసీడీఓ రమాదేవి

వెంకటాపురం(ఎం): గ్రామీణ ప్రాంత యువతులు జీవన నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని ములుగు జీసీడీఓ రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జవహర్‌నగర్ కస్తూర్బిబా గాంధీ విద్యాలయంలో బాలికలకు లైఫ్ స్కిల్స్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఆమె హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంత యువతులకు నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు స్కిల్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సరిత, ఉపాధ్యాయులు లలిత, శారద, మమత, దేవి, చందన పాల్గొన్నారు.

గుడుంబా విక్రయదారుల బైండోవర్



అరెస్టు చూపుతున్న పోలీసులు



చెక్కర పానకాన్ని పారబోస్తున్న అధికారులు

వాజేడు: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి గుడుంబాను అక్రమంగా తెచ్చి విక్రయిస్తున్న వ్యక్తులను పేరూరు ఎస్సై రమేష్ తహసీల్దార్ ఎదుట సోమవారం బైండోవర్ చేశారు. మండల పరిధిలోని ధర్మవరం, అయ్యవారిపేట గ్రామాల్లో పోలీసులు ఇళ్లల్లో తనిఖీలు చేశారు. ఈ సమయంలో కుమ్మరి సూరిబాబు, సారయ్య, వెంకట లక్ష్మి, సుందర రావు, రమణ, సరోజన ఇళ్లల్లో 89 లీటర్ల గుడుంబా లభించినట్లు ఆయన చెప్పారు. దీంతో వారిపై కేసులు నమోదు చేసి తహసీల్దార్ ముందు బైండోవర్ చేసి నట్లు ఎస్సై వెల్లడించారు.

చిట్యాల: మండలంలోని బావుసింగ్‌పల్లి గ్రామంలో గుడుంబాను తయారు చేస్తున్న కేంద్రాలపై దాడులు నిర్వహించి గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై మాన్‌సింగ్ మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బావుసింగ్‌పల్లిలో దాడులు నిర్వహించి 17 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని ఐదు వందల లీటర్ల చెక్కర పానకాన్ని పారబోసినట్లు తెలిపారు. ఈ మేరకు సుమన్, రవి, సమ్మునాయక్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. ఈ దాడుల లో ఎక్సైజ్ శాఖ, డీటీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

ములుగు: జిల్లాలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ సేవాలాల్ సేనా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోరిక సేవాలాల్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరెడ్డికి మంగళవారం వినతిపత్రాన్ని అందించారు. వరి, మిర్చి, పత్తి, పెసర, మినుములు, కందులు వంటి లక్ష 50లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అన్నారు. కళాశాల ఉర్పాటు చేస్తే విద్యార్థుల పరిశోధనలకు సహాయంగా ఉంటుందని వివరించారు.

వ్యాధుల నివారణలో భాగస్వాములు కావాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

ఏటూరునాగారం: గ్రామాల్లో ప్రబలుతున్న వ్యాధుల నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలని రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో రొయ్యూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యురాలు సుచరిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ క్యాంప్‌కు సర్పంచ్ హాజరై మాట్లాడారు. దోమల నిల్వ ఉండే గోలాలు, టైర్లు, తాగిపడేసిన కొబ్బరిబొండాలు, ఇంటి చుట్టూ గుంతలను పూడ్చివేయాలన్నారు. దోమ తెరలను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జైల్ బాబు, ధనలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చేయూత



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్

ములుగు రూరల్: మండలంలోని కాసిందేవిపేట గ్రామానికి చెందిన వీఆర్ఏ బొల్లం రమేష్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని సర్పంచ్ అహ్మద్ పాషా మంగళవారం పరామర్శించి 50 కేజీల బియ్యం, రూ.2 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట ప్రదీప్, రమేష్, సుధాకర్, రాజయ్య, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

గర్భిణులకు అవగాహన



పండ్లు అందజేస్తున్న వైద్యాధికారి భవ్యశ్రీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం గర్భిణులు ఎదుర్కొంటున్న సమస్యలపై చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ గర్భిణులు తీసుకోవాలిన్న జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాశ్, సాయి తేజా తదితరులు ఉన్నారు.